ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
07-01-2025
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 117 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి





# చర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభించిన మోడీ

**జయభేరి, హైదరాబాద్, జనవరి 6:**
తమ నెట్ వర్క్ మరింత విస్తరించేందుకు రైల్వే మరో కొత్త రైల్వే స్టేషన్ ను అందుబాటులోకి తెచ్చింది. రూ.430కోట్లతో కొత్తగా నిర్మించిన చర్లపల్లి టెర్మినల్ ను సోమవారం నాడు ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. గనుల శాఖ మంత్రి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సైతం వర్చువల్‌గా పాల్గొన్నారు. టెర్మినల్ ప్రారంభానికి సంబంధించి అధికారులు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేశారు. అంతర్జాతీయ విమానా శ్రయ తరహాలో ఆధునిక హంగులతో చర్లపల్లి రైల్వే టర్మినల్‌ను రూపొందించారు. ఈ స్టేషన్ నుంచి 24 రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఇక్కడ ఐదు లిఫ్టులతోపాటు, ఐదు ఎస్కలేటర్లను సైతం ప్లాట్ ఫామ్స్‌లో ఏర్పాటు చేశారు. అలాగే పార్సిల్ బుకింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. 25 జతల రైళ్లను హ్యాండిల్ చేసేలా ఈ స్టేషన్‌లో ట్రాకులు ఏర్పాటు చేశారు. అందుకోసం 10 కొత్త ట్రాకులను నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం సువిశాలమైన స్థలాన్ని ఏర్పాటుచేశారు. విశాలమైన లాంజ్ లు, ప్రయాణికులకు విలాసవంతమైన సౌకర్యాలను అందుబాటులో ఉంటారు.చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో మొత్తం మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు ఉన్నాయి. అందులో ఒకటి గతంలోనే నిర్మించగా, కొత్తగా 2 టెర్మినల్స్ ను నిర్మించారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే.. మరో రెండు ప్రధాన రైళ్ల రాకపోకలు సైతం ఇక్కడి నుంచే నిర్వహించనున్నారు అధికారులు. ఇక్కడ్నుంచి ఇక నుంచి ప్రస్తుతం నడుస్తున్న సమయానికే ప్రతీ రోజు నాంపల్లి నుంచి బయల్దేరే ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ చెన్నై ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి బయల్దేరనుంది. అదే విధంగా గోరఖ్‌పూర్‌సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ సైతం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. ఈ కొత్త టెర్మినల్ ఏర్పాటుతో నాంపల్లి, సికింద్రాబాద్, లింగంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గనుంది.రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా రైల్వేలో మౌలిక సదుపాయాలను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలలో ఈ టెర్మినల్ ఓ భాగం. అమృత్ భారత్ పథకం కింద 44 రైల్వే స్టేషన్లను అప్‌గ్రేడ్ చేస్తుండగా.. చర్లపల్లి టెర్మినల్‌తో పాటు జమ్మూ రైల్వే డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వేలో రాయగడ రైల్వే డివిజన్ భవనానికి శంకుస్థాపన సహా ఇతర రైల్వే ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం, పర్యాటకాన్ని పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఆయా ప్రాంతాల సామాజికఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు. రూ.720 కోట్లతో పునర్నిర్మిస్తోన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు ఓ పక్క నిర్మాణ పనులు జరుగున్నప్పటికీ మరోపక్క రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. ఇది ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోంది. ఇక స్టేషన్ లో పాదాచారుల వంతెన నిర్మాణం పేరుతో కొన్ని రైళ్లను రద్దు చేయడం మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ప్లాట్ ఫామ్స్ ఖాళీ లేకపోవడంతో రైళ్లను శివార్లలోనే ఆపుతుండడం గమనార్హం.

## చర్లపల్లి కొత్త టెర్మినల్, స్టేషన్ను పూర్తి చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**
భారతదేశ అభివృద్ధికి రైల్వేల అభివృద్ధి చాలా కీలకం. తెలంగాణ లాంటి రాష్ట్రాల అభివృద్ధి కూడా రైల్వేల అభివృద్ధిపైనే ఆధారపడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చర్లపల్లి టెర్మినల్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. హైదరాబాద్లోని చర్లపల్లిలో కొత్త టెర్మినల్, స్టేషన్ను పూర్తి చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు. ఒక ట్రిలియన్ డాలర్ జీడిపి ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఇది ఉపయోగపడుతుంది.హైదరాబాద్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, డైరెక్ట్ రైల్వే నిర్మాణానికి కేంద్రం సహకరించాలని కోరుతున్నాం. తెలంగాణలో 370 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్ ను నిర్మించబోతున్నాం.రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ నిర్మాణంలో కేంద్రం పూర్తిగా సహకరించాలని కోరుతున్నాం. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ 2కు ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ 2 కు పూర్తి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.వికారాబాద్ నుంచి కృష్ణా రైలు మార్గాన్ని, కల్వకుర్తి నుంచి మాచర్ల మధ్య కొత్త రైల్వే లైన్లు, డోర్నకల్ నుంచి రెండు లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

### 9 మంది జవాన్లు మృతి..!



**జయభేరి, రాయ్ పూర్, జనవరి6:**
ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిదిమంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటు చేసుకుంది.. సోమవారం మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలు కాగా.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల

...మిగతాది 2 లో

## హెచ్‌ఎంపీవీతో చిన్నపిల్లలు.. వృద్ధులకే ఎక్కువ ప్రమాదమా?



- **హెచ్‌ఎంపీవీ గురించి ప్రపంచం మొత్తం భయపడుతుంది. మళ్లీ కరోనాలాంటి పరిస్థితులు వస్తాయా? అని ఆందోళన చెందుతుంది. అయితే ఈ వైరస్ గురించి నిపుణులు చెప్పేది మాత్రం వేరేలా ఉంది. ఆ వివరాలేంటో చూడండి.**

చైనాలో హెచ్‌ఎంపీవీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు భారత్‌లో మూడు కేసులు వెలుగు చూశాయి. వీరిలో ఇద్దరు బెంగళూరు నగరానికి చెందిన వారు కాగా, మరో కేసు గుజరాత్‌లో నమోదైంది. నవజాత శిశువులకు ఈ వైరస్ సోకింది. వీరిలో మూడు నెలల చిన్నారి కోలుకోగా, 8 నెలల చిన్నారి ప్రస్తుతం

...మిగతాది 2 లో



## ఆరాంఘర్ ఫ్లైఓవర్ కు మన్మోహన్ సింగ్ పేరు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 6:**
హైదరాబాద్ నగర అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు మరో భారీ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఆరాంఘర్ - జూ పార్క్ ఫ్లై ఓవర్ ను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రూ. 799 కోట్ల వ్యయంతో ఫ్లై ఓవర్ ను జీహెచ్‌ఎంసీ నిర్మించింది. మొత్తం ఆరు లైన్లతో 4.8 కిలోమీటర్ల పొడవు, 23 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ ను నిర్మించారు.ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ చేయాల్సి ఉందని, అందుకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. రీజనల్ రింగ్ పూర్తయితే హైదరాబాద్ రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. పీవీ ఎక్స్ ప్రెస్ ఫ్లై ఓవర్ తర్వాత ఆరాంఘర్ ఫ్లై ఓవర్ హైదరాబాద్ నగరంలో రెండవదిగా

...మిగతాది 2 లో

## విద్యాభివృద్ధే మా లక్ష్యం


- అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!
- చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్
- టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన



**జయభేరి, ఉండి/భీమవరం:**
విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమని అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు

...మిగతాది 2 లో

## కారులో మంటలు ప్రేమ జంట ఆత్మహత్య



- **హైదరబాద్ లో విషాదం చోటుచేసుకుంది. ఘన్ పూర్ సర్వీస్ రోడ్డులో కారులో మంటలు చెలరేగి ఇద్దరు సజీవ దహనం అయ్యారు. అయితే ఇది ప్రమాదం కాదని ప్రేమ జంట ఆత్మహత్య అని పోలీసులు నిర్థారించారు.**

**జయభేరి, హైదరాబాద్ :**
హైదరాబాద్ లో విషాద ఘటన జరిగింది. ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్ పూర్ సర్వీసు రోడ్డులో కారులో మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు సజీవదహనం అయ్యారు. సంఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అయితే ఇది ప్రమాదం అని భావించగా--- ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు నిర్థారించారు. కారులో మంటలు చెలరేగి అంతలోనే భారీగా వ్యాపించాయి. మంటల్లో చిక్కుకున్న డ్రైవర్ ఫుట్ పాత్‌పై పడి

...మిగతాది 2 లో

## కెనడా ప్రధాని పదవికి జస్టిన్ ట్రూడో రాజీనామా



దాదాపు దశాబ్ద కాలం పాటు కెనడా ప్రధానమంత్రిగా ఉన్న జస్టిన్ ట్రూడో ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి తానొక "పోరాట యోధుడు" అని, కానీ అక్టోబర్‌లో జరగబోయే ఎన్నికలకు దేశాన్ని నడిపించడానికి తాను ఉత్తమమైన వ్యక్తిని కాదని గ్రహించినట్టు, అందుకే తప్పుకుంటున్నట్టు స్పష్టం చేశారు. జస్టిన్ ట్రూడో ప్రకటన సంచలనం ఏమీ కాదు! ఆయన రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు గత

...మిగతాది 2 లో

## భారత్ లో తగ్గిన పేదరికం

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆరాంఘర్ ఫ్లైఓవర్ కు మన్మోహన్

నిలిచిందని సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని నిజాం ఎంతో అభివృద్ధి చేశారని కానీ, కబ్జా కోరల్లో చిక్కుకొని నగరం ప్రస్తుతం ఇబ్బందులను ఎదుర్కొంటుందని సీఎం తెలిపారు. ఓవైసీ బ్రదర్స్ తండ్రి బాటలోనే నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఎంఐఎంతో కలిసి హైదరాబాద్ అభివృద్ధికి ముందడుగు వేస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలన్న తత్వం తమదని, అభివృద్ధికి ఎవరు సహకరించినా వారికి తమ సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని సీఎం తెలిపారు.వైఎస్ హయాంలో అతి పెద్ద ఫ్లైఓవర్ పీవీ ఎక్స్ప్రెస్ వే నిర్మించుకున్నామని, మళ్లీ ఇప్పుడు రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకుని మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నట్లు సీఎం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని, ఆనాడు నిజాం హయాంలో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లను నిర్మించి హైదరాబాద్ తాగునీటి సమస్యను తీర్చారని సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం లాంటి ప్రాజెక్టులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితో కలిసి పనిచేయడానికైనా తాము సిద్ధమని, హైదరాబాద్ అభివృద్ధికి ఎంఐఎంను కలుపుకుని ముందుకు వెళతామని సీఎం తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ.. ఒరిజినల్ హైదరాబాద్ అంటూ సీఎం అనగానే సభ దద్దరిల్లింది. మిరాలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామంటూ, అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడి ప్రజా ప్రతినిధులదేనని, త్వరలోనే గోషామహల్ లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నా అంటూ సీఎం చెప్పారు.

## విద్యాభివృద్ధే మా లక్ష్యం

జారీ చేసాను. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని స్ట్రిక్ట్ గా చెప్పానని లోకేష్ తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పి హై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్ గా నామకరణం చేసిన భీమవరం - ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్ ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు గారు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారు. ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించారు. సిరీస్ రాజు లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్ లో చదువుకున్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులను చూస్తే కాలేజి రోజులు గుర్తు వస్తున్నాయి. కాలేజిలో ఫ్రెండ్ షిప్ జీవితాంతం గుర్తుంటుంది. 201924వరకు కుటుంబం ఇబ్బందులు పడ్డట్టపుడు నాకు స్నేహితులు అండగా నిలిచారు. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాలను మిత్రులకు చెప్పి పరిష్కరించుకోవాలి. నాకు కఠినమైన ప్రయాణం ఇష్టం. మంగళగిరిలో 1985 తర్వాత టిడిపి గెలవలేదు. 2019లో 5300 ఓట్లతో ఓడిపోయా. అయిదేళ్లు నియోజకవర్గానికి వదలకుండా కష్టపడ్డా. ప్రజల ఆశీస్సులతో 91వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తి మనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలి.

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో రాజీనామా

కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే.. ఒకప్పుడు గోల్డెన్ బాయ్ గా గుర్తింపు పొందిన ట్రూడో పతనం చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇప్పుడు కెనడా భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తన రాజీనామా కెనడా రాజకీయాల్లో పోలరైజేషన్‌ని తగ్గిస్తుందని, పార్లమెంటు పనితీరుకు సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ.. "పోరాటాన్ని ఎదుర్కోవడంలో నేను సులభంగా వెనక్కి తగ్గను. ఇది ముఖ్యంగా మా పార్టీకి, దేశానికి చాలా ముఖ్యమైనది. కెనడియన్ల ప్రయోజనాలు, ప్రజాస్వామ్య శ్రేయస్సు నాకు ప్రియమైనవి. అందుకే ఈ పని చేస్తున్నాను," అని ట్రూడో చెప్పుకొచ్చారు. లిబరల్ పార్టీ కొత్త నాయకుడికి మద్దతు ఇవ్వాలని ట్రూడో కెనడియన్లకు పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని పియరీ ట్రూడో కుమారుడిగా.. వేగంగా అధికారంలోకి రావడంతో ట్రూడో కెరీర్ ఆశాజనకంగా ప్రారంభమైంది. 2015లో ఘనవిజయం సాధించడంతో కెనడా చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన రెండో ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. గంజాయిని చట్టబద్ధం చేయడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు, వాతావరణ మార్పులను ఎదుర్కోవటానికి విధానాలు, ఇండీజీనియస్ కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాలను పరిష్కరించడం వంటి కొన్ని విజయాలు ఆయన తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలుగా ఉన్నాయి. అయితే కొన్నేళ్లుగా ట్రూడో పాపులారిటీ తగ్గిపోయింది! ఆయన అప్రూవల్ రేటింగ్స్ నాటకీయంగా పడిపోయాయి. 2023 చివరి నాటికి, వలసలు, గృహాల ధరలు, ద్రవ్యోల్బణం వంటి కీలక సమస్యల పట్ల ఆయన తీరు పట్ల చాలా మంది కెనడియన్లు అసంతృప్తి చెందారు. జస్టిన్ ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో కెనడాకు అనేక ఎదురుదెబ్బలు తగిలాయి. 47వ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడం ట్రూడోపై పిడుగు పడినట్టైంది! కెనడా వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. దీంతో ఆర్థిక అనిశ్చితి ఏర్పడింది. కాబోయే అమెరికా అధ్యక్షుడు అప్పటి నుంచి కెనడాను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఇది ట్రూడో నాయకత్వానికి మచ్చగా మారింది. 2021లో కోవిడ్ 19 నాలుగో వేవ్ సమయంలో జస్టిన్ ట్రూడో ఆకస్మిక ఎన్నికలకు పిలుపునిచ్చారు. మహమ్మారిపై తన పోరాటానికి ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తుందని భావించారు. కానీ మెజారిటీ సాధించడంలో విఫలమయ్యారు. జాతి వివక్షకు సంబంధించిన బ్లాక్ ఫేస్ స్కాండల్ వల్ల ట్రూడో ఇమేజ్‌కు పెద్ద దెబ్బ తగిలిందని చెప్పుకోవాలి. ఉపప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామాతో ఉద్రిక్తతలు కూడా పెరిగాయి. త్వారా ట్రూడోపై రాజీనామా ఒత్తిడిని పెంచింది. ట్రూడో తన వ్యక్తిగత జీవితంలోనూ సవాళ్లను ఎదుర్కొన్నారు. ఆగస్టు 2023లో తన భార్య సోఫీ గ్రెగోయిర్ నుంచి విడిపోతున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 20న జరగనున్న ఎన్నికలకు ముదు అవిశ్వాస ఓట్లు, రాజీనామా డిమాండ్లతో ట్రూడో నాయకత్వం ఒత్తిడిని ఎదుర్కొంది.

## కారులో మంటలు..

కాలిపోయాడు. ముందు సీట్లో కూర్చున్న మరో వ్యక్తి కారులోనే సజీవ దహనం అయ్యారు. ప్రమాదానికి గురైన కారుని మేడిపల్లిలోని ఓ ట్రావెల్ ఏజెన్సీ నుంచి సెల్ఫ్ డ్రైవ్ కోసం అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలికి చేరుకున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఘట్ కేసర్ సీఐ పరశురామ్ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కారులో మంటలు చెలరేగి ఇద్దరు సజీవ దహనమైన కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఇది ప్రమాదం కాదని, ఆత్మహత్య అని పోలీసులు నిర్ధారించారు. తమ పెళ్లికి పెద్దలు అంగీకరించలేదని ఓ ప్రేమ జంట కారులో నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతులు యాదాద్రి జిల్లా జమ్ములపేటకు చెందిన శ్రీరామ్, మేడ్చల్ జిల్లా నారపల్లికి చెందిన లిఖితగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు ముందు తాము చనిపోతున్నట్లు ప్రేమ జంట వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పారు. కారులో మంటలు ఘటనపై పోలీసులు వివరాలు అందించారు. శ్రీరామ్ (26), లిఖిత (16) గత ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఘట్‌కేసర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో లిఖిత ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. శ్రీరామ్ ఘట్‌కేసర్ నారపల్లిలో సైకిల్ షాప్ నడుపుతున్నాడు. వీరిద్దరూ రహస్యంగా ఉన్నప్పుడు చూసిన కొందరు వ్యక్తులు శ్రీరామ్‌ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. వీరి నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా మానసికంగా వేధించినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు శ్రీరామ్ తన సోదరికి ఫోన్ చేసి...తామిద్దరం చనిపోతున్నట్లు తెలిపాడు. అనంతరం ఘట్‌కేసర్‌లోని ఘనాపూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు దగ్గర కారులో సూసైడ్ చేసుకున్నారు. పోలీసులకు 3 పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేస్తున్నారు. శ్రీరామ్ నడిపిస్తున్న సైకిల్ షాపు పక్కనే లిఖిత నివాసం ఉన్నట్లు తెలుస్తోంది. మృతులిద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారని పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# తగ్గిన పేదరికం

**భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది. దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు.**



నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇ ర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో' భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 44.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది.కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022-24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022- 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011- 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022-24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది.ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళ్లు ఎదురైనా 201112 నుంచి చూసుకుంటే 2022 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది.అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది.గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 201112తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 200405 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 201112 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

## హెచ్ఎంపీవీతో చిన్నపిల్లలు..

చికిత్స పొందుతోంది. ఈ వైరస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం పర్యవేక్షిస్తున్నామని భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలావుండగా చైనా నుంచి ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్ పట్ల అప్రమత్తమైన పరిస్థితి నెలకొంది. 2020లో కరోనా దెబ్బకు ప్రపంచం అతలాకుతలమైంది. మరోసారి కొత్త మహమ్మారితో ఎలాంటి విధ్వంసం ఉంటుందోనని అందరూ భయపడుతున్నారు. ఈ హెచ్ఎంపీవీ వైరస్ ఎంత ప్రమాదకరమో తెలుసుకోవాలని కోరుకుంటున్నారు.

**కరోనాలాంటి భయం**

ఈ వైరస్ పిల్లలపై ఎక్కువగా ప్రభావం చూపుతుందని ఆస్ట్రేలియా ప్రజారోగ్య విభాగానికి చెందిన డాక్టర్ జాక్వెలిన్ స్టీఫెన్స్ అంటున్నారు. ముఖ్యంగా దగ్గు, జలుబు, న్యుమోనియా వంటి సమస్యలతో బాధపడే పిల్లలు. కరోనా వంటి జాగ్రత్తలు కూడా దీనికి అవసరమని ఆయన అంటున్నారు. ఒకే ఒక తేడా ఏమిటంటే కరోనావైరస్ పిల్లలను ఎక్కువ బాధితులుగా మార్చలేదు, కానీ ఈ వైరస్ చిన్న పిల్లలు, వృద్ధులకు ఎక్కువగా హాని కలిగిస్తుందని స్టీఫెన్స్ అన్నారు. చైనాలో ఈ వ్యాధి బారిన పడిన వారు పెద్ద సంఖ్యలో ఆసుపత్రులకు చేరుకుంటున్నారని, అందుకే ప్రపంచవ్యాప్తంగా కరోనా వంటి మహమ్మారి భయం ఉందన్నారు. అయితే దీనిపై చైనా విదేశాంగ మంత్రి మావో నింగ్ ను ప్రశ్నించగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

**జాగ్రత్తలు అవసరం**

ఈ హెచ్ఎంపీవీ వైరస్ కరోనా అంత ప్రాణాంతకం కాకపోవడం ఊరట కలిగించే విషయం. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు జలుబు, జ్వరం మాదిరిగానే ఉంటాయని డాక్టర్ స్టీఫెన్స్ చెప్పారు. హెచ్ఎంపీవీ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, భయపడాల్సిన అవసరం లేదని స్టీఫెన్స్ అంటున్నారు. దీనితో బాధపడుతున్న రోగులు కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికే శ్వాసకోశ వ్యాధి ఉన్నవారికి ఇబ్బందులు కలిగిస్తుందని స్టీఫెన్స్ పేర్కొన్నారు. అంతేకాకుండా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న యువతపై కూడా ప్రభావం చూపుతుంది.

**వీరిపై ఎక్కువ ప్రభావం!**


అదే సమయంలో బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి వ్యాధులతో బాధపడేవారికి సులభంగా సోకుతుంది. బ్రోన్కైటిస్ అనేది ఒక రకమైన ఛాతీ ఇన్ఫెక్షన్, ఇది కొన్నిసార్లు బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల వస్తుంది. ప్రస్తుతం ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. చిన్న పిల్లలు మరింత బలహీనంగా ఉంటారు. తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవడం, సామాజిక దూరం పాటించడం అవసరం. అయితే హెచ్ఎంపీవీపై భయపడాల్సిన అవసరం లేదని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణదీప్ గులేరియా చెప్పారు. హెచ్ఎంపీవీ వైరస్‌ను తొలిసారిగా 2001లో గుర్తించారని అన్నారు. ఎప్పటి నుంచో ఇది కొనసాగుతోంది కానీ కరోనా అంత ప్రమాదకరం కాదన్నారు.

**అప్రమత్తంగా ప్రభుత్వం**

హెచ్ఎంపీవీ కేసులపై నిఘా ఉంచామని ఆరోగ్య మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఇప్పటికే ఇండియాలో నమోదైన మూడు కేసులపై అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ కేసులపై ఐసీఎంఆర్ నిఘా పెట్టిందని ప్రభుత్వం చెబుతోంది. వీటితో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ వస్తున్నాయి.

## మావోయిస్టుల ఘాతుకం

వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారుసుక్మా జిల్లా కుత్రు అటవీప్రాంతంలో బెద్రేకుత్రు రోడ్డులో.. సోమవారం మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు.. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. పేలుడు సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నారని అధికారులు పేర్కొన్నారు.మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (DRG) జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్ - బీజాపూర్ జిల్లాల నుంచి DRG బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని బస్తర్ IG తెలిపారు. ఆదివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.



## మాధవీలత కన్నీరు

జయభేరి, గుంటూరు, జనవరి 6:

టాలీవుడ్ హీరోయిన్ మాధవీలత బీజేపీ నాయకురాలైన ఆమె తరచుగా వివాదాస్పద అంశాలతో వార్తలో నిలుస్తూ ఉంటుంది. సినిమా ఇండస్ట్రీలో మాత్రమే కాదు, సమాజంలో జరిగే ఇతర విషయాలపై కూడా రెస్పాండ్ అవుతూ తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొడుతుంది. అయితే రెండ్రోజుల క్రితం ఆమె జేసి ప్రభాకర్ రెడ్డిపై చేసిన కామెంట్స్ రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఆయన కూడా మాధవీలతపై షాకింగ్ కామెంట్స్ చేయడంతో, ఇద్దరి మధ్య మాటల యుద్ధం ముదిరింది. చివరికి ఆయన తప్పయింది అంటూ సారీ చెప్పినప్పటికీ, ఈ వివాదం శాంతించినట్టుగా కనిపించట్లేదు. తాజాగా మాధవీలత షేర్ చేసిన మరో వీడియో వైరల్ అవుతుంది. తాజాగా మాధవీలత బోరున విలపిస్తూ ఓ వీడియోను ఫేస్ బుక్ లో షేర్ చేశారు. ఇక ఆ వీడియోకి సుదీర్ఘ నోట్ రాసి తన మనసులోని ఆవేదనను బయట పెట్టింది. ఆ నోట్ లో "ఎమోషనల్ అవ్వకుండా ఉండడానికి చాలా ప్రయత్నించాను. కానీ నేను కూడా మనిషినే కదా? నా ఆత్మగౌరవం మీద జరిగిన దాడి వల్ల కలిగిన బాధను వర్ణించడానికి పదాలు లేవు. ప్రతిక్షణం వేదన, దుఃఖం, నిరాశ, కోపం... అన్నీ నన్ను ఒక్కసారిగా కుదిపేస్తున్నాయి. నా ఆత్మవిశ్వాసాన్ని చిదిమేయాలని ఎన్నోసార్లు ఎంతమందో ప్రయత్నించారు. నా పార్టీ కోసం, హిందూ ధర్మం కోసం, మహిళల కోసం... నిస్వార్థంగా నా వంతుగా నేను పోరాడుతున్నాను. ఎవరికి ద్రోహం, మోసం చేసింది లేదు. ఒకరి దగ్గర ఒక్క పైసా తీసుకున్నది లేదు. కానీ నాపై కక్ష కట్టి ఇలాంటి మాటలు అంటున్నారు. ఒక ఆడపిల్లగా నేను ఎప్పుడూ సింపతి గేమ్ ఆడలేదు. అలాగే మగాడిలా పోరాడుతున్నాను. త్వరలోనే ఈ కష్టాలను అధిగమిస్తాను. నాకు సపోర్ట్ గా నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్, అభిమానులు, సోషల్ మీడియాలో నన్ను ఫాలో అవుతున్న ఎంతోమంది శ్రేయోభిలాషులు ఉన్నారు. నా బాధను మీతో పంచుకున్నందుకు క్షమిస్తారని ఆశిస్తున్నాను" అంటూ మాధవీలత కంటతడి పెట్టుకున్న వీడియోని షేర్ చేసింది.

# గజ్వేల్ నియోజకవర్గం అవినీతికి అడ్రస్ గా మారింది

- కెసిఆర్ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం
- హామీల అమలను అడగకుండా కేసులతో బెదిరింపులు
- ముడుపులు లేనిదే సెక్రటేరియట్లో ఫైలు కలవడం లేదు
- అధికారులతో అవినీతి అధికారులు, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కు
- గజ్వేల్లో విలేకరుల సమావేశంలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**జయభేరి, గజ్వేల్, జనవరి 06 :**

ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డి ఒక్కటై కెసిఆర్ కేటీఆర్ ల పై కేసులు పెడుతున్నారంటూ ఎఫ్డిసి మాజీ చైర్మన్, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ కుటుంబం పై కేసుల నమోదు చేస్తూ అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ రేవంత్ రెడ్డి బడే మియా చోటే మియా తీరులో.వ్యవహరిస్తున్నారన్నారు. రైతుబంధు ఎప్పటికీ ఆపమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతు భరోసా మాటే మర్చిపోయాడు అన్నారు. ప్రజలు గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఏడాదిలోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై అసహనం వ్యక్తమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పినవన్నీ అబద్ధాలు చేసేవి మోసాలు అని ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా 15000 ఇస్తామని ఇప్పుడు ఎకరాకు 12000 ఇస్తామంటున్నారని, అన్ని విషయాల్లో ప్రజలను రైతులను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేశారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల ద్వారా గత ఏడాది ఈ సమయానికి రైతులకు సాగునీరు అందించామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కొండపోచమ్మ కెనాల్ పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని, పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గం అవినీతికి అడ్రస్ గా మారిందని, అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులే అవినీతి చేస్తున్నారని ఆరోపించారు. సెక్రటేరియట్లో కూడా ముడుపులు చెల్లిస్తే గాని ఫైలు కలవడం లేదని, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు మంత్రులు ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, ఇంకా రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలో రుణమాఫీ కానీ రైతులతో కలిసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు, ప్రభుత్వం వెంటపడుతూనే ఉంటామని, ప్రజల పక్షాన రైతు పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, గజ్వేల్ మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, బొల్లారం ఎల్లయ్య, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు మర్కంటి కనకయ్య, కిషన్ రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, మల్లేశం, హజ్ కమిటీ మెంబర్ జాఫర్ ఖాన్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,దయాకర్ రెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, మద్ది రాజిరెడ్డి, ఆర్కే శ్రీనివాస్, శ్రీను, పాల రమేష్ గౌడ్, స్వామి చారి, శ్రీనివాస్ రెడ్డి మద్ది నరేందర్, శివకుమార్ తదితరులున్నారు.



## సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**జయభేరి, మేడ్చల్ :**

వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ అమరం సరస్వతీ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం 4వ వార్డులోని ఏజీ కాలనీలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సరస్వతీ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కొంపల్లి నుండి గుండ్లపోచంపల్లి వెళ్లే ప్రధాన రోడ్డులో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏజీ కాలనీలో నిరిస్తున్న రోడ్డు అనుగుణంగా ఉంటుందని ఆమె తెలిపారు.

## కాలనీ సమస్యలు తప్పక పరిష్కరిస్తా..



**జయభేరి, కాప్రా :**

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని CS Nagar లో పర్యటించి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డు మరియు డ్రైనేజీ వ్యవస్థ స్ట్రీట్ లైట్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, CS Nagar కాలనీ ప్రెసిడెంట్ పూజ గారు ,వైస్ ప్రెసిడెంట్ రామ్ చందర్, కోశాధికారి లక్ష్మి ప్రియ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కమిటీ సభ్యులు మోహన్ రావు, రామ తులసి రామ్ చందర్, శ్రీకాంత్ గౌడ్, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్.. వర్చువల్గా ప్రారంభించిన ప్రధాని




**జయభేరి, ఉప్పల్ :**

ఆధునాతన, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ను ప్రధాని మోదీ వర్చువల్గా ప్రారంభించారు. వందల కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ రైల్వే టెర్మినల్ను ప్రధాని ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ టెర్మినల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలతో దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. చర్లపల్లి నుండి తిరుపతి నూతనంగా వెళ్తున్న ట్రైన్ నీ జెండా ఊపి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి శాయా శక్తుల కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని TSIIC కాలనీ లో 30 లక్షల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ 1st Floor నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, AE కీర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పరవాడ మండలం నుంచి ప్రధాని మోడీ సభకు భారీగా జన సమీకరణ

**జయభేరి, పరవాడ:**

విశాఖపట్నం జిల్లాలో జనవరి 8న నగరంలో పలు భారీ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన కోసం శుక్రవారం నుంచి విస్తృతమైన మరియు పూల్‌ప్రూఫ్ ఏర్పాట్లను ప్రారంభించారు.ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కార్యక్రమం జరగనుంది.ప్రధాని నరేంద్ర మోడీ సభ కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కూటమి ప్రభుత్వం భారీగా జన సమీకరణ మొదలు పెట్టింది.పరవాడ మండలంలో అన్ని పంచాయతీలకి కలిపి 100 బస్ లను కేటాయించి 5000 మందితో జన సమీకరణ చేస్తున్నారు.జన సమీకరణ బాధ్యతలు అన్ని గ్రామాల స్థానిక పంచాయతీ సెక్రటరీలకి, సచివాలయం సిబ్బందికి, వెలుగు వివో లకి అప్పజేప్పారు.

## ఎన్టీపీసీ ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రజానీకానికి వైద్య సమయాన్ని పెంచండి



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో ఎన్టీపీసీ సింహాద్రి యాజమాన్యం వాళ్ళ పరిధిలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రజలకు చికిత్స నియమిత్తం అనుమతిని ఇవ్వాలంటూ వినతులు వెళ్ళువత్తున్నాయి. పరవాడ మండలంలో వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం, తిక్కవాని పాలెం పంచాయతీల్లోని సుమారు 20 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో ఇక్కడ నుంచి నగర ఆసుపత్రిలకి చేరుకోవడానికి సుమారు 25 కి.మీ దూరం ప్రయాణం చెయ్యవలసి ఉంటుందని కాబ్బట్టి ఎన్టీపీసీ ఆరోగ్య కేంద్రంలో స్టానిక ప్రజానీకానికి రోజులో 24 గంటలూ అత్యవసర ప్రథమ చికిత్స మరియు వైద్య సహాయం అందించాలని,రెగ్యులర్ చెక్ఇన్ ప్రోటోకాల్‌ను అనుసరించే స్థానిక ప్రజలా ప్రాణాలను కాపాడాలంటూ నాయుడుపాలెం పంచాయతీ నాయుకులు కుంద్రపు మధు ఎన్టీపీసీ యాజమాన్యన్ని ఒక ప్రకటనలో కోరారు.

## చైనా మాంజాను అమ్మొద్దు.. కేసుల పాలు కావోద్దు..

- పట్టుబడిన 3 కేజీల చైనా మాంజా బండల్స్ స్వాధీనం చేసుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు




**జయభేరి, గజ్వేల్, జనవరి 06 :**

గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహమ్మద్ గౌస్ తండ్రి షరీఫ్, తన కిరాణా షాప్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని మరియు రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి 3 కేజీల చైనా మాంజా బండల్స్, స్వాధీనం చేసుకుని గజ్వేల్ పోలీసులకు అప్పగించడం జరిగింది. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్బంగా ట్రాఫిక్ మళ్ళింపు



**పరవాడ:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం విశాఖపట్నం పర్యటనకు వచ్చుచున్న సందర్భంగా తేదీ. 07 రాత్రి 21 గంటల మొదలు అనకాపల్లి నుండి లంకెలపాలెం మీదుగా విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్లే భారీ వాహనములు, రవాణా వాహనములు లంకెలపాలెం నుండి పెదముషిడివాడ, అసకపల్లి, సబ్బవరం మీదుగా మళ్లించబడడం జరుగుతుంది. అదే విధంగా తేదీ.08 ఉదయం 06 నుండి రాత్రి 10 గంటల వరకు ఎటువంటి భారీ వాహనములు, రవాణా వాహనములు విశాఖపట్నం సిటీ లోనికి అనుమతించబడవని పరవాడ సబ్ డివిజన్ డిప్యుటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ కేవీ సత్యనారాయణ తెలిపారు. కేవలం అత్యవసర వాహనాలు అనగా అంబులెన్స్లు, పెట్రోల్ ట్యాంకర్లు, మిల్క్ ట్యాంకర్లు మరియు మీటింగ్ ప్లేస్ కి వెళ్లే వాహనాలు తప్ప మరే ఏ ఇతర వాహనాలు లంకెలపాలెం మీదుగా విశాఖపట్నం సిటీలోనికి అనుమతింపబడవని ఆయన అన్నారు. ఈ యొక్క ట్రాఫిక్ మల్లింపును ప్రయాణికులు,ప్రజలు గమనించి పోలీసు వారితో సహకరించగలరు కోరారు.

## ప్రధాన మంత్రి మోడీ విశాఖ పర్యటనను అడ్డుకోండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి




**జయభేరి, పరవాడ:**

పరవాడలో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ మోడీ ఈనెల 8న విశాఖ పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పరిశ్రమలను స్థాపించవద్దని ఇప్పటికే జిల్లాలో తీవ్రమైన కాలుష్యంలో ప్రజలు అల్లాడుతున్నారని దీని వలన పరిశ్రమలో ఉన్న చుట్టూ ఉన్న ప్రాంతాల్లో ప్రజల మంచినీరికి మంచి గాలికి మంచి నెలకి మొఖమోస్తున్నారని ఇది సరిపోదా అని కాలుష్య కారకమైన పరిశ్రమలను స్థాపించడం దుర్మార్గమన్నారు. దేవరపల్లి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ స్థాపించి గిరిజనులను నష్టపరచొద్దని అన్నారు. అచ్చుతాపురంలో ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ స్థాపనలో నష్టపోతున్న నిర్వాసితులకు మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని, కార్మిక చట్టాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న మోడీ చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఠా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వి. రవి, పి అప్పలరాజు, జి. శ్రీనివాసరావు, బి.రమేష్, ఎం.శ్రీనివాసరావు, వి దేవా, టి.పైడినాయుడు, టి. నాయుడు, కే.శవ, ఆర్. సర్వేశ్వరరావు, బొండా చిన్న, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతా

- మార్కుక్ మండల్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్

**జయభేరి, మార్కుక్, జనవరి 06 :**

సిద్ధిపేట జిల్లా మర్కుక్ గ్రామంలో గత వారం రోజుల క్రితం పదిరు నర్సింలు పొలంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బిసి సెల్ అధ్యక్షుడు సిద్ధిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ లింగ సత్యనారాయణ పదిరు స్వామి పుట్ట రమేష్ ఆంజనేయులు తదితరులు వున్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన బండారు శ్రీకాంత్



**జయభేరి, గజ్వేల్, జనవరి 06 :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల బంగారు రెడ్డి అనారోగ్యంతో ఈసీఎల్ లోని ఆక్సీకేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని ఆయనను టిపిసీసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు టిపిసీసి ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి గారు, గజ్వేల్ మండల అధ్యక్షులు మద్దూరి మల్లా రెడ్డి, చాట్లపల్లీ హనంత రెడ్డి, యువజన కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు మన్నే కృపానందం, మాజీ ఎంపీటీసీ తాళ్ళ అంజనేయులు గౌడ్ గార్లతో కలిసి పరామర్శించడం జరిగింది.

## మాజీ మంత్రి నీ కలిసిన ఎన్ని సంతోష్ గుప్తా




**జయభేరి, గజ్వేల్, జనవరి 06 :**

మాజీ మంత్రివర్యులు,తన్నీరు హరీష్ రావు కలిసిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు,ఐవిఎఫ్ జిల్లా యువజన అధ్యక్షుడు ఎన్ని సంతోష్ గుప్త, ఎఫ్ఎఫ్ యు మిత్రబృందం. ఈ సందర్భంగా వారినీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విష్ణు, సంపత్, వెంకటేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా పదవ తరగతి స్నేహితులు

- మృతుడు భాస్కర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు



**జయభేరి, ములుగు, జనవరి 06 :**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుని కుటుంబ సభ్యులకు తోటి మిత్రులు అండగా నిలిచారు. ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ అనే యువకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మృతుడు భాస్కర్ తో కలసి 20092010 సంవత్సరంలో బండ తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన తోటి మిత్రులు స్పందించారు. సోమవారం భాస్కర్ కుటుంబ సభ్యులకు రూ.21 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ భాస్కర్ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం చేసేందుకు వీలుగా ప్లేట్లను అందజేశారు. కార్యక్రమంలో అరవింద్, ఎల్లారావు, పరమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ ఛేంజర్ ఈవెంట్కు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

- రూ.5 లక్షలు సాయం ప్రకటించిన దిల్ రాజు

**జయభేరి, హైదరాబాద్:**

రాజమండ్రి రంగంపేట మండలం ఏడీబీ రోడ్డులో కార్గిల్ ఫ్యాక్టరీ సమీపంలో గేమ్ ఛేంజర్ ఈవెంట్కు వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా వ్యాన్ ఢీకొట్టడంతో మణికంఠ (23), చరణ్ అనే యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాళ్ల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు సాయం నిర్మాత దిల్ రాజు ప్రకటించారు.

# ఆర్టీసీ ప్రజలది మనమే కాపాడుకోవాలి

- ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంబోత్సవంలో మంత్రులతో కలిసి పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనుగాల
- వరంగల్ కీ 112 ఎలెక్ట్రిక్ బస్సులను కేటాయించిన ప్రభుత్వం



**జయభేరి, హన్మకొండ, జనవరి 06:**

మొదటి దశగా 50 ఎలెక్ట్రిక్ బస్సులను హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో మంత్రులు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లతో కలిసి ప్రారంబోత్సవంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అశోక హోటల్ జంక్షన్ రోడ్ లోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పై పిల్లలకు అవగాహన కల్పించే పార్కు కు శంకుస్థాపన, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..



వరంగల్ కీ ప్రభుత్వం 112 ఎలెక్ట్రిక్ బస్సులను కేటాయించిందని, సంక్రాంతి లోపు మరో 25 బస్సులను ప్రారంబిస్తామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, మహిళలు 4350కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా వినియోగించుకున్నారనిఆర్టీసీ ఉద్యోగులు నిరంతరం శ్రామిస్తున్నారని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులకు 2013 లో బాండ్లు ఇచ్చామని, 21శాతం పీఆర్సీ కుడా ఇచ్చామని, కారుణ్య నియామకాలను కూడా చేపట్టామని, ఇప్పుడు 3 వేల ఉద్యోగాలకు నియామకాలను చేపడుతున్నామని తెలిపారు. ఆర్టిసిని కాపాడుకొని ముందుకు తీసుకెళ్ళాల్సిన భాద్యత మన అందరిపైన ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీని 510 లక్షలకు పెంచామని, 200 ఉనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కీ గ్యాస్, 2 లక్షల ఋణమాఫీ, 40 శాతం డైట్ చార్జీలను పెంచామని, సన్న వడ్లకు 500 బోనస్, 5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతున్నామని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఏకరాకు రైతు భరోసా ఇస్తున్నామని, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద 12 వేల రేపాయాలను ఆర్థిక సహాయం ఇస్తున్నామని, ఈ జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, శ్రీ కే ఆర్ నాగరాజు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ రోడ్డు రవాణా సంస్థ అధికారులు, జిల్లా కలెక్టర్ లు శ్రీమతి పి.ప్రావీణ్య ,శ్రీమతి సత్యశారద, ఎన్పిడిసిఎల్ ఛైర్మన్ తదితతరులు పాల్గొన్నారు.

# సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం

**జయభేరి, పరవాడ:**




పరవాడ మండలంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలంలో పరవాడ,వాడచీపురుపల్లి వివిధ గ్రామాలలో 22వ రోజు మేలుకొలుపులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో పూజారులు , భజన గురువులు, గురుస్వామిలు, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ధార్మిక జట్టు సభ్యులు మాతృమూర్తులు భక్తులు అందరూ పాల్గొని భగవంతుడు నామం చెప్పుకుంటూ పల్లకీలు భగవంతుడు విగ్రహాలు గ్రామ పురవీధుల్లో తిరుగుతూ ఆనందానికి భక్తులు పరవశించు భగవంతుడే తమ ఇంటి వద్దకు వచ్చాడని లేచి భగవంతుని దర్శించుకుంటూ ఉంటారు. అలాగే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారాం సభ కోసం రాష్ట్ర నలుమూలల నుంచి గ్రామ గ్రామాన హిందూ ధర్మ భక్తులు వచ్చి ఐదువ శంఖారావం సభ విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ కబంధహస్తాల నుంచి దేవాలయాలు విడుదల చేయాలని వివిధ స్వామీజీలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ గ్రామ ధార్మిక జట్టు సభ్యులు, కమిటీ సభ్యులు, గురువులు, పెద్దలు, మాతృమూర్తులు అధిక సంఖ్యలో భక్తులు పరవాడ ఖండం ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పై ద్వాజమెత్తిన బొమ్మకంటి

- పదేళ్లు అధికారంలో ఉండి రైతులను మోసం చేసి నేడు రైతుల కోసం ధర్నాలు చేస్తున్నామని చెప్పడం విడ్డురం

**జయభేరి, పరకాల, జనవరి 06 :**



రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నేడు రైతుల కోసం ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్ర మౌళి. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని తెలిపారు. ఆనాడు పది ఏళ్ళు అధికారంలో ఉన్న పార్టీ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెయ్యకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును ఆదుకున్నది.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం, రైతుల కోసం ప్రజా పాలన అందిస్తున్నదని తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఏనాడో మర్చిపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మేలు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ ఏదో ఒక ధర్నా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకీ బుద్ధి చెప్పిన వారి తీరు మారలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు ఈరోజు రైతుల కోసం ధర్నాలు చేయడం ఏంటని మేం ప్రశ్నిస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆనందంగా ఉన్నారని, రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన అందిస్తున్నారని, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గంను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, తద్వారా రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.

# గృహ నిర్మాణ శాఖ పై మంత్రుల సమీక్ష

**జయభేరి, హన్మకొండ, జనవరి 06:**




హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లు పాల్గొన్న సమీక్షా సమావేశంలో పాల్గొన్న వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి బస్వరాజు సారయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్యేలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, యశస్వినీ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సత్యశారద తదితతరులు పాల్గొన్నారు.



## చెన్నూర్ ఎమ్మెల్యేను కలిసిన ప్రజ్ఞాపూర్ మాల సంఘ సభ్యులు

**జయభేరి, గజ్వేల్, జనవరి 06 :**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాల సంఘం నాయకులు మాల అధ్యక్షుడు (మౌర్య) పెరిక పరశురాములు, బత్తుల నర్సింలు,ఎర్ర ఎల్లం, నాగరాజు, ప్రసాద్,నరేష్ లు హైదరాబాదులోని కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటస్వామి మాట్లాడుతూ మాలలు హక్కుల కోసం ఉండి పోరాడాలని సూచించారు. గజ్వేల్ లో మాలల మహాసభ నిర్వహించాలని కోరారు. మహాసభకు తను కూడా హాజరై మాల తను కూడా హాజరై గజ్వేల్ నియోజకవర్గంలోని మాలలు ఒకతాటిపై తీసుకురావాలని సూచించారు.

## ఒక్క విద్యార్థి కూడా లేని 2097 పాఠశాలలు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 6:**

దేశంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు మరింత దిగజారిపోతున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్ఈ) ప్లస్ ఒక నివేదిక రిలీజ్ చేసింది. అందులో ఆసక్తి గొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. ఒక వైపు వసతి గృహాలు, మరో వైపు గురుకులాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్తున్న అధికారులకు సాధారణ పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. గురుకులాల కోసం కార్పొరేట్ స్థాయిలో భవనాలను నిర్మించి పేద, మధ్య తరగతి పిల్లలకు విద్య అందిస్తోంది. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మారుస్తామని చెప్తున్న ప్రభుత్వాధికారులకు కొన్ని పాఠశాలలు తలనొప్పిగా మారాయి. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య మరింత దిగజారుతుందనేందుకు నిదర్శనంగా 2,000 పాఠశాలల్లో విద్యార్థులు లేరని ఖాళీ తరగతి గదులు మాత్రమే ఉన్నాయని విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా (UDISE) నివేదిక చెప్తోంది.202324కి సంబంధించిన UDISE ప్లస్ నివేదిక ప్రకారం.. మొత్తం 2,097 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని పేర్కొంది. ఇది రాష్ట్రంలో పాఠశాల విద్య పరిస్థితిని హైలైట్ చేస్తుంది. పశ్చిమ బెంగాల్ 3,254, రాజస్తాన్ 2,167 పాఠశాలల తర్వాత జీరో ఎన్‌రోల్‌మెంట్‌లతో అధిక సంఖ్యలో పాఠశాలలతో తెలంగాణ దేశంలోనే మూడో రాష్ట్రంగా నిలిచింది. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్నప్పటికీ, పాఠశాలల్లో 2,000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.మొత్తం 88,429 మంది విద్యార్థులతో 5,985 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని వెలుగులోకి వచ్చిన మరో ఆశ్చర్యకరమైన సమాచారం. 202324 విద్యా సంవత్సరంలో అన్ని మేనేజ్‌మెంట్ల కింద మొత్తం 72,93,644మంది విద్యార్థులు, 3,41,460 మంది టీచర్లతో రాష్ట్రం 42,901 పాఠశాలలకు నిలయంగా మారింది. ఇంకా, ప్రభుత్వ పాఠశాలల్లో 202122లో 33,03,699 నుంచి 202223లో 30,09,212కి 202324 విద్యా సంవత్సరంలో 27,79,713కి తగ్గింది.రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు సున్నా డ్రాపౌట్ రేటు నమోదైంది. అయినప్పటికీ సెకండరీ స్థాయిలో 13.3 శాతం బాలురు, 9.5 శాతం బాలికలు పాఠశాలకు రావడం మానివేయడంతో డ్రాపౌట్ రేటు 11.4 శాతానికి పెరిగింది. పై స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఇంకా, 42,901 పాఠశాలల్లో 11.8 శాతం 10 కంటే తక్కువ విద్యార్థుల నమోదు చేసింది కేవలం 8.7 శాతం పాఠశాలల్లో మాత్రమే 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.బాలికలు, బాలురకు మరుగుదొడ్లు లేని పాఠశాలల గురించి కూడా నివేదిక పేర్కొంది. 29,383 బాలికల పాఠశాలల్లో 2,017 మరుగుదొడ్లు లేవని, మిగిలిన వాటిలో 2,277 మరుగుదొడ్లు పనిచేయడం లేదని, బాలుర విషయానికొస్తే 28,689 పాఠశాలల్లో 4,823 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, 2,618 పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపింది.

# పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

- మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

**జయభేరి, హన్మకొండ, జనవరి 06:**



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో గత రెండు మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకునే క్రమంలో ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను కాలేజి యాజమన్యాలు ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం కావస్తున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి జశ్వంత్ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, మంద వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 12 నుంచి పిఠాపురంలో జనసేన ప్లీనరి

**జయభేరి, కాకినాడ, జనవరి 6:**

లో సంచలన విజయం సాధించింది జనసేన పార్టీ. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి డిజాస్టర్ ఫలితాలను సాధిస్తూ వచ్చింది. సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఎన్నికల్లో శత శాతం విజయాన్ని సాధించింది. దీంతో ఏపీ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా మారింది. వాస్తవానికి ఆ పార్టీ విషయంలో జరిగిన విషప్రచారం అంతా అంతా కాదు. అది ఒక పార్టీయేనా అన్నంతగా ప్రచారం నడిచింది. ఎన్నెన్నో అవమానాలు పడ్డారు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. వాటన్నింటిని అధిగమించి సాలిడ్ విజయాన్ని అందుకున్నారు. తెలుగు నాట తిరుగులేని రాజకీయ శక్తిగా జనసేనను నిలిపారు. ఈ క్రమంలో ఆ పార్టీ ప్రతి అడుగు సాహసమే. ప్రతికూల ఫలితాలను చవిచూసిన ఆ పార్టీ.. అనతి కాలంలోనే తిరుగులేని రాజకీయ శక్తిగా మారింది. ఏపీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించింది.2014 ఎన్నికల నాటికి జనసేన ఒక సామాన్య సంస్థగా ఆవిర్భవించింది. అప్పటికే ఎన్నికలు సమీపించడంతో రాష్ట్రంలో టిడిపి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపింది. ఆ పార్టీ మద్దతుకు అనుగుణంగా రెండు చోట్ల అనుకూల ప్రభుత్వాలు వచ్చాయి. అయినా సరే జనసేన ఒక సామాన్య పార్టీగా ప్రజల మధ్యకు వెళ్లేందుకు ప్రయత్నించింది. తాము మద్దతు తెలిపిన పార్టీలు అధికారంలోకి వచ్చిన ఎన్నడు దానిని సొంత అవసరాలకు ఉపయోగించుకోలేదు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగింది జనసేన. కనీస స్థాయిలో కూడా ఉనికి చాటుకోలేదు. దారుణ పరాజయాన్ని చవిచూసింది. అయినా సరే మొక్కవోని దీక్షతో గత ఐదేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసింది. టిడిపి తో పాటు బిజెపితో జతకట్టింది. కూటమిగా ముందుకు కదిలింది. వైసీపీకి దారుణంగా దెబ్బతీసింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించి తనకు తిరుగులేదని నిరూపించుకుంది. ఏపీలో ప్రభావవంతమైన రాజకీయ శక్తిగా నిలిచింది జనసేన.అయితే తాజాగా జనసేన విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. జనసేన ప్లీనరీని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దానికి చైర్మన్గా వ్యవహరిస్తున్న నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని ప్రకటించారు. పార్టీ తిరుగులేని విజయం కనబరచడంతో ఈసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని భావిస్తున్నారు. జనసేన బలోపేతంతో పాటు పార్టీలో భారీగా చేరికలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## లోయలో పడి నలుగురు దుర్మరణం

**జయభేరి, తిరువనంతపురం:**

కేరళలోని ఇడుక్కిలో ఘోర ప్రమాదం జరిగింది. విహారయాత్రకు వెళ్లి తిరిగివస్తుండగా సోమవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు సహా నలుగురు మృతి చెందారు. 23 మంది క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కొంతమంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. మృతులను అరుణ్ హరి, రమా మోహన్, బిందు నారాయణన్, సంగీత్గా గుర్తించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆరెస్ పార్టీలో చేరిక


**జయభేరి, గుడిపల్లి :**



గుడిపల్లి మండలం లోని కోదండపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోషిరెడ్డి కృష్ణారెడ్డి బిఆరెస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆరెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ సాధారంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు యెలుగురి వల్లపురెడ్డి, మాజీ మండల వైస్ ఎంపిపి అర్వపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ డైరెక్టర్ లు యర్ర యాదగిరి వడ్త్యా బాలు, వంగాల కృష్ణారెడ్డి, రాయణబోయిన శ్రీను, కడారి వెంకటయ్య, రామావత్ దామోదర్, మారాపాక ప్రదీప్, కళాచారీ, వసంత్, రాయణబోయిన శ్రీను, కడారి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.


# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

- బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా
- కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణం
- ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండీషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం.
- ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే.
- నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు.
- మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవు
- కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది.
- కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతాంగానికి అర్థమైపోయింది.
- తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు
- డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారు
- రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది. ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా
- కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, కొండమల్లేపల్లి :**

బి ఆర్ఎ స్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఆడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రావుల వెంకటయ్య కరెంట్ షాక్ తో మృతి చెందారు. రావుల వెంకటయ్య బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ కుమారుడు రావుల రమేష్కు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చిన్నఆడిశర్లపల్లి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండీషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించరు అని అన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు అని తెలిపారు. మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది అని అన్నారు కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతాంగానికి అర్థమైపోయింది అని ఆయన తెలిపారు తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు అని తెలిపారు.డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారు అని గుర్తు చేశారు.రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది. ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ఆయన అన్నారు. ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, రావుల వెంకటేశ్వర్లు,వస్కుల కృష్ణయ్య, గుండాల రాజేష్,వాడిత్య బాలు,తదితరులు పాల్గొన్నారు.





## కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గా కొలుగురి రాజేశ్వర్ రావు

- చైర్మన్ ను సన్మానించిన సోదా రామకృష్ణ

**జయభేరి, పరకాల, జనవరి 06:**

పరకాల ప్రసిద్ధిగాంచిన కుంకుమేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కొలుగూరి రాజేశ్వరరావు ను పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె రమేష్, మంద ప్రదీప్, బొచ్చు సంపత్, బొచ్చు విద్య సాగర్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన కుడా చైర్మన్ ఇనుగాల



**జయభేరి, హన్మకొండ, జనవరి 06:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ డిపోలోని 50 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంబోత్సవానికి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలికిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.

## 26 నుంచి కొత్త రేషన్ కార్డులు



**జయభేరి, వరంగల్, జనవరి 6:**

లంగాణ ప్రజలకు ఇదొక సువర్ణవకాశం. ఎన్నేళ్ల నుండో మీ ఎదురుచూపులకు ఫుల్ స్టాప్ పడనుంది. ఆ ఒక్కటి లేక మీరు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మీరు అర్హులైతే ఈ విషయం తెలుసుకోండి. మిస్ మాత్రం కావద్దు. ఎందుకంటే మళ్లీ ఎప్పుడో ఈ అవకాశం రావచ్చు. సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఏ పథకం వర్తించాలన్న ఈ ఒక్కటి ప్రామాణికం కాబట్టి, అర్హత ఉంటే చాలు దరఖాస్తు చేసుకోండి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఏ పథకం వర్తించాలన్న, రేషన్ కార్డు తప్పనిసరని మనందరికీ తెలుసు. రేషన్ కార్డు ఉంటే నెలవారీ రేషన్ ఒక్కటే కాదు, పింఛన్ ఇలా ఒకటి కాదు ఎన్నో పథకాలతో లబ్ది పొందవచ్చు. అర్హత ఉండి కూడ రేషన్ కార్డు లేని వారు ఎందరో ఉన్నారు. వారి సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ సర్కార్, కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మొన్నటి వరకు నూతన రేషన్ కార్డులు అందజేస్తారా లేదా అన్నది ప్రజలకు ఉన్న అనుమానం. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి గుడ్ న్యూస్ చెప్పేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రక్రియ మొదలవుతుందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని సీఎం అన్నారు. సీఎం మాటతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ లు సంబంధిత అధికారుల ద్వార ఎన్ని కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అవసరమో ఆరా తీశారు. అయితే ఈ నెల 15 నుండి రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తారని సమాచారం.ఏ పథకం వర్తించాలన్న రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి, అర్హులు ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారుల ద్వార సమాచారం తెలుసుకొని దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. ఎందుకంటే మళ్లీ మళ్లీ అవకాశం రాదు కాబట్టి, ప్రభుత్వం కల్పించిన బృహత్తర అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కోరుతోంది. మరి మీరు అర్హులైతే దరఖాస్తు చేసేందుకు సిద్ధం కండి!

## స్కూల్ బస్సు బోల్తా





**జయభేరి, నెల్లూరు:**

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని సాల్మాన్ పురం మినగల్లు గ్రామాల మార్గ మధ్యంలో నెల్లూరు రూరల్ ప్రాంతానికి చెందిన శ్రీ నికేతన్ పాఠశాల బస్సు కాలువలో బోల్తా పడింది. వివరాల్లోకి వెళ్తే నెల్లూరు వైపు నుండి మినుగల్లు గ్రామానికి వెళ్లిన స్కూల్ బస్సు సోమవారం ఉదయం విద్యార్థులను ఎక్కించుకుని బయలుదేరింది. ఈ క్రమంలో రోడ్డుపై గుంతలు ఉండడంతో డ్రైవర్ బ్రేక్ వేసిన స్టీరింగ్ కంట్రోల్ కాకపోవడంతో బస్సు పంట కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో సుమారు 25 మంది విద్యార్థులు, పలువురు గ్రామస్తులు ఉన్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు విద్యార్థులను బయటకు తీశారు. మినుగల్లు గ్రామానికి చెందిన క్రాంతి సందేశ్ విద్యార్థికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులకు ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పిలుచుకున్నారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న స్కూలు యజమాన్యం ప్రమాద ఘటనను చిత్రీకరిస్తున్న మీడియాపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు పాఠశాల యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.




# పోలీస్‌స్టేషన్‌కు బాలయ్య బ్యూటీ..

హనీరోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది రెండు మూడు సినిమాలే అయినా.. ఈ మలయాళీ బ్యూటీకి భారీగానే ఫాలోయింగ్ ఉంది. చివరగా తెలుగులో బాలకృష్ణ నటించిన వీరనరసింహారెడ్డి చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ద్విపాత్రాభినయంలో బాలకృష్ణకు జోడీగా కనిపించింది. అయితే, ఈ బ్యూటీ పోలీస్ ఠాణా మెట్లు ఎక్కింది. తనను అసభ్యంగా కామెంట్ చేస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయించింది. నటి ఫిర్యాదు మేరకు పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు. ఫేస్‌బుక్ వేదికగా తనపై అసభ్యకరంగా కామెంట్ చేశారంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. సోషల్ మీడియాలో ఓ వ్యక్తి తనను అవమానిస్తున్నాడంటూ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో ఆవేదన వ్యక్తం చేసింది. స్క్రీన్‌షాట్‌లతో సహా కొచ్చి సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై సరదాగా వేసే జోక్స్‌ను, మీమ్స్‌ను ఎంజాయ్ చేస్తానని.. వాటికి కూడా ఓ హద్దు ఉంటుందని పేర్కొంది. అభ్యంతరకరంగా కామెంట్ చేస్తే వదిలేదని స్పష్టం చేసింది. అలాంటి కామెంట్స్ చేసిన వారిపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. పోరాటం తన కోసమే కాదని.. మహిళలందరి కోసం తాను ఈ పోరాటం చేస్తున్నానని హనీ రోజ్ పేర్కొంది. ఇక హనీరోజ్‌కు మలయాళ మూవీస్ ఆర్టిస్ట్ అసోసియేషన్ (AMMA) మద్దతు ప్రకటించింది. హనీ పోరాటానికి తమ మద్దతు ఉంటుందని లేఖ విడుదల చేసింది. హనీరోజ్‌పై చేస్తున్న కామెంట్స్‌ను ఖండించింది. ఇదిలా ఉండగా.. హనీ రోజ్ తెలుగులో బాలకృష్ణ వీర నరసింహారెడ్డి సినిమాలో చేసింది. అంతకు ముందు ఈ వర్షం సాక్షిగా, ఆలయం సినిమాల్లోనూ నటించింది. మలయాళంలో రాచెల్ సినిమాలో నటిస్తున్నది.




# అంతకంటే ఆనందం ఉంటుందా ?

''గేమ్ చేంజర్'లో నా పాత్ర పేరు పార్వతి. విశేషమేంటంటే.. మా అమ్మ పేరు కూడా పార్వతే. శంకర్ ఈ క్యారెక్టర్ గురించి చెప్పినప్పుడు మా అమ్మే గుర్తొచ్చింది. ఈ పాత్ర నుంచి నుంచి చాలా కోరుకుంది. అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నా. నటిగా ఇది నా కెరీర్‌లోనే బెస్ట్ సినిమా.' అని నటి అంజలి అన్నారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ చేంజర్' సినిమాలో వన్ ఆఫ్ ది హీరోయిన్ అంజలి. సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానుంది. ఈ సినిమా నేపథ్యం, ఈ పాత్ర నాకు కొత్త. అందుకే నటించేదుకు కష్టపడాల్సొచ్చింది. తెరపై పార్వతిగా నన్ను చూసి ఆడియన్స్ థ్రిల్ ఫీలవుతారు. అప్పన్న, పార్వతి ప్రేమబంధం గొప్పగా ఉంటుంది.' అని తెలిపింది అంజలి. చిరంజీవి సినిమా చూసి తన పాత్రను మెచ్చుకున్నారని తెలిసి చెప్పలేని ఆనందం కలిగిందని, రామ్‌చరణ్‌తో వర్క్ చేయడం అద్భుతమైన అనుభవమని అంజలి ఆనందం వెలిబుచ్చింది.



# గాలి ఊయలలో..

జీవా, రాశీఖన్నా జంటగా నటిస్తున్న చిత్రం 'అగాథియా'. పీరియాడిక్ హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి పా.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 31న విడుదలకానుంది. ఈ సినిమాలో 'గాలి ఊయలలో..' అంటూ సాగే మెలోడీ గీతాన్ని సోమవారం విడుదల చేశారు. యువన్‌శంకర్ ఈ పాటను స్వరపరిచారు. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట సోల్‌ఫుల్ మెలోడీగా మెప్పిస్తుందని, యువన్‌శంకర్ కంపోజ్ చేసిన మెలోడీ పాటలన్నింటిలో ఉత్తమంగా నిలుస్తుందని దర్శకుడు పా. విజయ్ ధీమా వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఎన్నో మెలోడీ పాటలకు బాణీ కట్టానని, అన్నింటిలో ఈ పాట చాలా ప్రత్యేకమని స్వరకర్త యువన్‌శంకర్ రాజా పేర్కొన్నారు. ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో విజువల్స్ అబ్బురపరుస్తాయని, వెండితెరపై సరికొత్త ప్రపంచాన్ని చూసిన అనుభూతికిలోనవుతారని మేకర్స్ తెలిపారు.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com